# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శుక్రవారం 18 ఏప్రిల్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 266

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్‌మార్కెట్లు

**న్యూఢిల్లీ:** భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాలతో ముగిశాయి. ఈ ఉదయం నుంచీ ఏకబిగిన పెరుగుతూ పోయాయి. ఉదయం సెన్సెక్స్, నిఫ్టీ, సూచీలు స్వల్ప నష్టాల్లో ఉన్నా.. తర్వాత నుంచి భారీగా పరుగులు పెట్టాయి. ఒక దశలో నిఫ్టీ 23,861 పాయింట్ల దగ్గర గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్ 78, 566 పాయింట్ల గరిష్టానికి వెళ్లింది. మార్కెట్లు- ముగిసే సమయానికి సెన్సెక్స్ 1508.91 పాయింట్లు- (1.96 శాతం) లాభంతో.. 78,553.20 వద్ద, నిఫ్టీ 414.45 పాయిం(1.77శాతం) లాభంతో.. 23,851.65 పాయింట్ల వద్ద నిలిచాయి. బ్యాంక్ నిఫ్టీ 1,172.45 పాయింట్లు- పెరిగింది. ఆటో, ఫార్మా, ఫైనాన్షియల్ కంపెనీ స్టాక్స్ భారీ ర్యాలీ తీశాయి. దాదాపు 2340 షేర్లు ఇవాళ పుంజుకోవడం విశేషం. 1468 షేర్లు క్షీణించాయి. 149 షేర్ల విలువలో ఎలాంటి మార్పు లేకుండా స్తబ్దుగా ఉన్నాయి. టెలికాం, ÷ఖ బ్యాంక్, ఆయిల్ గ్యాస్, ఫార్మా, ఆటో, ఎనర్జీ, ప్రైవేట్ బ్యాంక్ 1-2 శాతం పెరిగాయి. అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఇఊ÷ూ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి. భారతీ ఎయిర్-టె-ల్, ఒఈఒఈఒ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎటర్నల్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను ఆర్జించగా, విప్రో, హీరో మోటోకార్ప్, -టె-క్ మహీంద్రా, కోల్ ఇండియా ఇంకా ఓ÷ఔ స్టీల్ నష్టపోయాయి.



# రూ.1,000 కోట్లు

# ఫ్యూచర్ సిటీకి మారుబెనీ

- 600 ఎకరాల్లో నెక్స్ట్‌జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేయనున్న వ్యాపార దిగ్గజం
- ప్రారంభ పెట్టుబడి రూ.1,000 కోట్లు
- 30 వేల మందికి ఉద్యోగావకాశాలు
- టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో సంతకం
- జైకాతో ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ
- మెట్రోకు రూ.11,693 కోట్లు రుణం అందించాలని ప్రతిపాదన

**జపాన్ పర్యటనలో తొలి రోజునే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందంతో గురువారం కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది.**

## అభివృద్ధికి నిధులు ఇవ్వండి

హైదరాబాద్: జపాన్ పర్యటనలో తొలి రోజునే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందంతో గురువారం కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. ఆ దేశానికి చెందిన వ్యాపార దిగ్గజం 'మారుబెనీ' కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాల్లో 410కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్, మొబిలిటీ రంగాల్లో అగ్రగామిగా ఉంది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో 'నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్' ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఇండస్ట్రియల్ పార్క్ ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ.1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. ఫ్యూచర్ సిటీలో దశల వారీగా 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. ఇందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా.. ఈ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ.5 వేల కోట్లకు పైగా పెట్టుబడులను

మిగతా 2లో

## ఇద్దరు పిల్లల్ని వేట కొడవలితో నరికి.. ఆపై ఆత్మహత్య



తేజస్విని

అమ్మ రాసిన మరణ శాసనం.. ఇద్దరు పిల్లల్ని వేట కొడవలితో నరికి.. ఆపై ఆత్మహత్య పిల్లలకు చిన్న గాయమైతేనే తట్టుకోలేని కన్నతల్లి.. తన చేతులతోనే మరణశాసనం రాసింది. అల్లారు ముద్దుగా చూసుకుంటున్న ఇద్దరు కుమారులను వేట కొడవలితో నరికి చంపింది. ఆపై ఆరంతస్తుల భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. అనారోగ్యంతో దారుణం.. హైదరాబాద్ జీడిమెట్లలో ఘటన



ఆశిష్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డి

2లో

# పిటిషన్లపై తేలేదాకా...

## తుది నియామకాలను ఖరారు చేయొద్దు

హైదరాబాద్: టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1లో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో... సర్టిఫికెట్‌ల పరిశీలన ప్రక్రియను కొనసాగించవచ్చని, నియామకపత్రాలను మాత్రం జారీ చేయొద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మెయిన్స్ మూల్యాంకనం తీరుపై దాఖలైన పిటిషన్‌లపై తేలే దాకా తుది నియామకాలను ఖరారు చేయవద్దంది. అభ్యర్థుల డేటా నమోదుకు సంబంధించిన కంప్యూటర్ లాగ్డ్ హిస్టరీ సమర్పించాలని, పిటిషనర్లు లేవనెత్తిన పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. అదేవిధంగా రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేస్తే మార్కులు తగ్గిన అభ్యర్థిని ప్రతివాదిగా చేర్చాలని, పిటిషనర్లు ప్రస్తుతం ఎక్కడ పనిచేస్తున్నారు, వారి



**టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1లో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో... సర్టిఫికెట్‌ల పరిశీలన ప్రక్రియను కొనసాగించవచ్చని, నియామకపత్రాలను మాత్రం జారీ చేయొద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.**

హోదాలతో పూర్తి వివరాలను సమర్పించాలని సైతం స్పష్టంచేసింది. అయితే, కోర్టును తప్పుదారి పట్టిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇరుపక్షాలను హెచ్చరిస్తూ విచారణను ఈనెల 28కి వాయిదా వేసింది. గ్రూప్-1 పరీక్ష మూల్యాంకనంలో తప్పులు జరిగాయని ఈ వ్యవహారంపై స్వతంత్ర న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ ఎం.పరమేశ్ మరో 19 మంది హైకోర్టులో పిటిషన్‌లు వేశారు.

## వక్ఫ్ సవరణ చట్టం తెచ్చినందుకు ధన్యవాదాలు

దిల్లీ: వక్ఫ్ (సవరణ) చట్టం చేసినందుకు ప్రధాని మోదీకి దావూదీ బొహ్రా ముస్లింలు ధన్యవాదాలు తెలిపారు. సవరణ చట్టంలో తమ డిమాండ్లను పొందుపరిచినందుకు సంతోషం వ్యక్తంచేశారు. వీరు గురువారం ప్రధానిని కలిశారు. షియా ముస్లింలలో దావూదీ బొహ్రాలు జనాభాపరంగా మైనారిటీలు. ఆర్థికంగా వీరు బలమైన వర్గం. వక్ఫ్ బిల్లుపై ఏర్పడిన పార్లమెంటరీ సంయుక్త కమిటీకి గతంలో దావూదీ బొహ్రాలు తమ సిఫారసులను సమర్పించారు. వీటి ఆధారంగా చట్టంలో ప్రభుత్వం కొన్ని సవరణలను చేసింది. "దావూదీ బొహ్రా సమాజానికి చెందిన సభ్యులతో అద్భుతమైన సమావేశం జరిగింది. అనేక అంశాలపై పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నాం" అని 'ఎక్స్' వేదికగా మోదీ పేర్కొన్నారు.






అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు 2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

2లో

# కాంగ్రెస్ నేతలను బిజెపి భయపడుతోంది

## ఆయారామ్..గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే

ఇందిర నుంచే ఫిరాయింపుల దుర్మార్గం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

2లో



## భూభారతితో ప్రతి రైతుకు భద్రత



2లో

గతంలో ధరణిలో అనేక మోసాలు

లోపాలు సరిదిద్ది పారదర్శక చట్టం తెచ్చాం

భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి

# ఇద్దరు పిల్లల్ని వేట కొడవలితో నరికి.. ఆపై ఆత్మహత్య

హైదరాబాద్:పిల్లలకు చిన్న గాయమైతేనే తట్టుకోలేని కన్నతల్లి.. తన చేతులతోనే మరణశాసనం రాసింది. అల్లారు ముద్దుగా చూసుకుంటున్న ఇద్దరు కుమారులను వేట కొడవలితో నరికి చంపింది. ఆపై ఆరంతస్తుల భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ దారుణ ఘటన హైదరాబాద్‌లోని జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధి గాజులరామారంలో గురువారం జరిగింది. పిల్లలకు శ్వాసకోశ ఇబ్బందులు, తనకు కంటి సమస్య ఉండడంతో మానసికంగా కుంగిపోయిన తల్లి ఇలా చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. ఘటనాస్థలిలో ఏడు పేజీల లేఖను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన గంద్ర వెంకటేశ్వర్‌రెడ్డి(38), తేజస్విని(33) దంపతులు గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లో ఉంటున్నారు. వీరి కుమారులు ఆశిష్‌రెడ్డి(7), హర్షిత్‌రెడ్డి(4) ఒకటో తరగతి, నర్సరీ చదువుతున్నారు. వెంకటేశ్వర్‌రెడ్డి ఫార్మా ఉద్యోగి. తేజస్వినికి కొంతకాలంగా కంటిచూపు సమస్య ఉండడంతో మానసికంగా ఇబ్బంది పడుతోంది. ఆశిష్, హర్షిత్ ఇద్దరికీ శ్వాసకోశ సమస్య ఉంది. ప్రతి 3-4 గంటలకు ఒకసారి ముక్కుద్వారా చుక్కలు వేయాలి. లేకపోతే శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడతారు. ఈ విషయంలో భర్తతో అప్పుడప్పుడు గొడవలు జరిగేవి. గురువారం భర్త విధులకు వెళ్లాడు. మధ్యాహ్నం పిల్లలు ఇంటికొచ్చారు. ఈ విద్యాసంవత్సరంలో పాఠశాలకు ఇదే చివరిరోజు. వచ్చే సంవత్సరానికి పిల్లలకు కొన్ని పుస్తకాలు కూడా తెచ్చారు. సాయంత్రం 4 గంటలకు తేజస్విని పిల్లల మీద విరుచుకుపడింది. వేటకొడవలితో పిల్లల తల, మెడ భాగంలో విచక్షణారహితంగా నరికింది. ఆశిష్ అక్కడికక్కడే ప్రాణాలొదిలాడు. తర్వాత తాము ఉండే అపార్టుమెంటు ఆరో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. కేకలు విన్న ఇరుగుపొరుగు వారు తేజస్విని ఫ్లాటులోకి వెళ్లి చూసి.. కొన ఊపిరితో ఉన్న హర్షిత్‌ను ప్రైవేటు ఆసుపత్రికి తరలించేలోగా మరణించాడు. భార్య, పిల్లల మరణంతో వెంకటేశ్వర్‌రెడ్డి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఘటనాస్థలిని బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్ పరిశీలించారు.

**మా పరిస్థితి దారుణంగా మారుతోంది**

ఘటనా స్థలిలో తేజస్విని రాసినట్లుగా భావిస్తున్న ఏడు పేజీల లేఖ లభ్యమైంది. "పిల్లలకు నాలుగైదు గంటలకోసారి డ్రాప్స్(మందు) వేయకపోతే ఇబ్బంది పడతారు. మెరుగైన వైద్యానికి భర్త సహకరించడం లేదు. ఎంత ఆస్తి ఉన్నా.. పిల్లలకు పనికిరాకుండాపోతోంది. దీంతో వారు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. భర్త ఇంట్లో ఉన్న సమయంలో చికాకు, కోపంతో కసురుకుంటాడు. నా పరిస్థితి, పిల్లల పరిస్థితి రోజు రోజుకు దారుణంగా మారుతోంది" అంటూ లేఖలో రాసింది.

# ఫ్యూచర్ సిటీకి మారుబెనీ

ఆకర్షించవచ్చునే అంచనాలున్నాయి. మారుబెనీ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజినీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు.. నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును చేపడతారు. చర్చల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి ఇండస్ట్రియల్ పార్క్ ఇదే. దీంతో దాదాపు 30 వేల ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తాయి. మారుబెనీకి ప్రభుత్వం తరపున తగినంత మద్దతు ఉంటుంది. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుంది. అందులో ఈ సంస్థ పెట్టుబడులకు ముందుకు రావటం సంతోషంగా ఉంది. భారతదేశంతో జపాన్‌కు ఎన్నో ఏళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా.. పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారు" అని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు సీఎం ఎంచుకున్న దార్శనికతకు మారుబెనీ నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో ఉన్న అవకాశాలను వినియోగించుకుంటామని తెలిపారు.

**అభివృద్ధికి నిధులు ఇవ్వండి**

రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ(జైకా)తో చర్చలు జరిపింది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జైకా ప్రతినిధులతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం



ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవం, రీజినల్ రింగ్ రోడ్ నుంచి అవుటర్ రింగ్ రోడ్‌కు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్‌ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ.24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి తెలిపారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్ల రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రోతో పాటు మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు, కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను వారితో పంచుకున్నారు. తెలంగాణతో

ఏళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా తెలిపారు. మెట్రో రైలు విస్తరణతో పాటు.. అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# భూభారతితో ప్రతి రైతుకు భద్రత

నారాయణపేట: ధరణి చట్టం ద్వారా రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు భవిష్యత్తులో రాకుండా భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతులకు భద్రత కల్పిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూములున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పొంగులేటి అన్నారు. ధరణిలో తమ భూమి నమోదు కాలేదని భారాస నేతలే చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్‌లో 'భూభారతి'పై ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ధరణి లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు. వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. భూభారతి బిల్లు అసెంబ్లీలో పెడితే మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాం. భూ భారతి చట్టం దేశంలోనే రోల్‌మోడల్ కాబోతోంది. ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకే ప్రజలు

వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారు. ఒక్క రూపాయి లేకుండా దరఖాస్తు చేసే అవకాశం వచ్చింది. పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది. గతంలో కొల్లగొట్టిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతాం. అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు ఇస్తాం. కోర్టులో లేని భూముల సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరిస్తాం. గతంలో పాసు పుస్తకం ప్రకారం కాకుండా భూమి ఎక్కువో.. తక్కువో ఉండేదని పొంగులేటి అన్నారు. అయితే నాటి ధరణికి, నేటి భూభారతికి పోలికే లేదన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పథకాల అమలును ప్రతిపక్షాలు ఓర్వడం లేదన్నారు. ధరణిలో సమస్యలున్నాయి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చెప్పారన్నారు. ధరణిని అడ్డం



పెట్టు-కుని బీఆర్ఎస్ లక్షలాది ఎకరాలు కొల్లగొట్టిందని ఆరోపించారు. భూ భారతితో సమస్యలు తీరుస్తామన్నారు పొంగులేటి శ్రీనివాస్. ఒక్క పైసా చెల్లించకుండానే భూ సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. అధికారులే ప్రజల దగ్గరకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. పేదల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల భూ సమస్యలను తెలుసుకోవడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో నాలుగు మండలాలు పైలట్ ఎంపిక చేసాం. మద్దూరు నేలకొండపల్లి ములుగు కామారెడ్డి జిల్లా కలెక్టర్లు అన్నీ మండల పర్యటించి భూభారతిపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. మే 1 నుంచి ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని రాష్ట్రవ్యాప్తంగా మిగతా 28 జిల్లాలో పైలట్ మండలాలుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారు. జూన్ 2న నాలుగు పైలెట్ మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు. మోడల్ మండలాల మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోకి రెవెన్యూ అధికారులు సందర్శిస్తారని అన్నారు. స్థానిక నాయకులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలను బిజెపి భయపడుతోంది

హైదరాబాద్,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జిషీట్ కు నిరసనగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విమర్శించారు. బ్రిటీష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జిషీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ-పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు.



# మారుబెనీ పెట్టుబడికి అంగీకారం ఫ్యూచర్ సిటీలోకి రూ.1,000కోట్లు

మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరపున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

# హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు భారీ షాక్..

**హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణికులకు షాక్ ఇచ్చేందుకు ఎల్ అండ్ టీ సంస్థ సిద్ధమవుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. రానున్న రోజుల్లో ఛార్జీల పెంపు రూపంలో నగరవాసులకు ఊహించని ఎదురుదెబ్బ తగిలే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. హైదరాబాద్ మెట్రో సేవలను నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థ ఎల్ అండ్ టీ మెట్రో రైల్ లిమిటెడ్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయినట్లు తెలుస్తోంది. సంస్థ ప్రకటించిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం దాదాపు రూ. 6,500 కోట్ల భారీ నష్టాల్లో ఉన్నట్టు సమాచారం.



ఈ ఆర్థిక ఇబ్బందులకు ప్రధాన కారణం కోవిడ్-19 మహమ్మారి సమయంలో ప్రయాణికుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడమేనని ఎల్ అండ్ టీ మెట్రో సంస్థ పేర్కొంది. ఆ క్లిష్ట సమయంలోనే సంస్థ మెట్రో ఛార్జీలను పెంచాలని అప్పటి రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. అయితే, అప్పటి ప్రభుత్వం ఈ ప్రతిపాదనకు సుముఖత వ్యక్తం చేయకపోవడంతో ఛార్జీల పెంపు నిర్ణయం వాయిదా పడింది. తాజా పరిణామాల నేపథ్యంలో.. ఎల్ అండ్ టీ మెట్రో సంస్థ ఇప్పుడు ఛార్జీల పెంపు తప్పనిసరి అని గట్టిగా వాదిస్తోంది. ఇటీవల బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ తమ ఛార్జీలను ఏకంగా 44 శాతం పెంచడంతో, హైదరాబాద్ మెట్రోలో ఎంత శాతం పెంచాలనే విషయంపై ఎల్ అండ్ టీ మెట్రో సంస్థ తీవ్రంగా యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

ఛార్జీల పెంపునకు ముందుగానే, ఎల్ అండ్ టీ మెట్రో సంస్థ ప్రయాణికులకు అందిస్తున్న కొన్ని ముఖ్యమైన రాయితీలను సైలెంట్‌గా తొలగించింది. గతంలో అందు బాటులో ఉన్న అత్యంత ప్రజాదరణ పొందిన రూ. 59 హాలిడే సేవర్ కార్డును సంస్థ రద్దు చేసింది. దీనితో పాటు, రద్దీ సమయాల్లో (పీక్ అవర్స్) మెట్రో కార్డు వినియోగదారులకు లభించే 10 శాతం డిస్కౌంట్‌ను కూడా ఎత్తివేసింది. ఈ చర్యలు రాబోయే ఛార్జీల పెంపునకు సంకేతాలుగా విశ్లేషకులు భావిస్తున్నారు. పెరుగుతున్న నిర్వహణ వ్యయాలు, పేరుకుపోతున్న భారీ నష్టాల దృష్ట్యా, హైదరాబాద్ మెట్రో ఛార్జీలను పెంచడం అనివార్యంగా మారే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ త్వరలోనే అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. ఒకవేళ ఛార్జీలు పెరిగితే, నగరంలోని లక్షలాది మెట్రో ప్రయాణికులపై ఇది గణనీయమైన ఆర్థిక భారం మోపనుంది.

# ఆయారామ్..గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే

హైదరాబాద్: పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల సంస్కృతి తీసుకొచ్చిందే ఇందిరాగాంధీ అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ...ఫిరాయింపుల ద్వారా అపహాస్యం చేశారని అన్నారు. ఈ దేశంలో ఆయా రామ్.. గయా రామ్ ఫిరాయింపుల సంస్కృతిని తీసుకువచ్చింది హర్యానాలో నాటి ఇందిరా గాంధీ. 2004లో కాంగ్రెస్ పార్టీతో కలిసి మేం పోటీ- చేశాం. 26 మంది ఎమ్మెల్యేలు మా పార్టీ తరపున గెలిస్తే అందులో పది మందిని కాంగ్రెస్ పార్టీ గుంజుకుంది. తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్. మొన్నటికి మొన్న మా ఎమ్మెల్యేలను కూడా కాంగ్రెస్ గుంజుకుంది అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ పడగొట్టాల్సిన అవసరం లేదు. ప్రజల్లోనే తిరుగుబాటు వచ్చి కూలిపోతుంది. రేవంత్ రెడ్డి చేస్తున్న లుచ్చా పనులకు ప్రజలే బుద్ధి చెప్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి. రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా ఉండాలి. అలా అయితే మరో 20 ఏళ్ల వరకు ఎవరు కాంగ్రెస్‌కు ఓటు వేయరు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచన ఎజెండా మాకు లేదు. అవసరమైతే ఈ ప్రభుత్వాన్ని ప్రజలే రోడ్డుపై నిలదీస్తారు.. ఇంతకంటే పెద్ద పెద్ద నియంతల్ని ప్రజలు మట్టిలో కలిపారు అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఓ

పిరికి సన్నాసి. దర్శనం వెంకటయ్య అనే ఒక దళిత వృద్ధున్ని తీసుకుపోయి జైల్లో పెట్టించాడు. సోషల్ మీడియా కంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉంది. ప్రజలు విమర్శిస్తే ఫీడ్ బ్యాక్ లాగా తీసుకోవాలి. అదే ప్రజాస్వామిక స్ఫూర్తి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

న్యూఢిల్లీ: పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనాయి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని

బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాదిస్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ విషయంలో అనేక సవరణలు,కమిటీల ఏర్పాట్లు-,లక్షల సంఖ్యలో అభ్యర్థనలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు- డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు.

వేగుచుక్క

# నలందలో ఘనంగా "గ్రాడ్యుయేషన్ డే"










**వేగుచుక్క న్యూస్,ఆర్మూర్, ఏప్రిల్ 17:**

పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద ప్రీ స్కూల్ లో గురువారం ఘనంగా గ్రాడ్యూయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో PP2 మరియు 5వ తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.పిలుస్తారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్ మాట్లాడుతూ, భారతదేశం లో నేటికాలంలో నర్సరీ నుండి కళాశాల వరకు పాసింగ్ అవుట్ వేడుక లేదా ఒక్క స్థాయి నుండి మరొక్క స్థాయి వరకు పదోన్నతి వేడుకను గ్రాడ్యుయేషన్ గా జరుపుకుంటున్నారని అన్నారు. తాము చదుకొనే రోజుల్లో ఇలాంటివి లేవు అని, ప్రస్తుతం చిన్ననాటి నుంచే నేర్చుకో కోవడం చాలా సంతోషించ దగ్గ విషయం అని అన్నారు.

**పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ,**

విద్య మన జీవితంతో ఎంతో విలువైనదని, మనం ఉన్నతంగా జీవించడానికి, గౌరవాన్ని అందిస్తుందని అన్నారు. విద్యతోనే జీవితంలో మార్పు సాధ్యం అని, విద్యార్థులు చిన్ననాటి నుండే ఇష్టంగా చదువులో రాణించాలని అన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ తో




సన్మానించారు. PP2 విద్యార్థుల ఉపన్యాసాలు అక్కడ ఉన్నవారిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నర్సరీ నుండి 2వ తరగతి వరకు ఎస్ఏ 2 పరీక్ష లో మొదటి, మూడు ర్యాంక్స్ సాధించిన టాపర్స్ ను మెడల్స్ తో యాజమాన్యం సన్మానించారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ, పాఠశాల యాజమాన్య కృషి ని కొనియాడారు.




# భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి 'భూ భారతి' దోహదం.

## అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 17**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి, మోర్తాడ్ మండల కేంద్రాలతో పాటు, ఏర్గట్ల మండలం బట్టాపూర్ లో భూభారతి నూతన చట్టంపై రైతులకు గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా లభిస్తుందని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించే ఈ చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ఈ నెలాఖరు వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ




చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మే మొదటి వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తారని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి నూతన చట్టంపై సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని, నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. భూ వివాదాల విషయంలో అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం సమకూరుస్తారని సూచించారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ. చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో 'భూధార్' కార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు.కాగా, భూ సమస్యలు, లోటుపాట్ల సవరణ వంటి వాటి కోసం రైతులు మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించవద్దని, ఎవరికీ ఎలాంటి డబ్బులు ఇవ్వకూడదని

సూచించారు. అసైన్ మెంట్ భూములకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని

తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు

పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఇంకనూ ఈ నూతన చట్టంలో ఎలాంటి అంశాలు చేరిస్తే బాగుంటుందనే దానిపై సలహాలు సూచనలు చేయవచ్చని అన్నారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# జీజీహెచ్‌ను సందర్శించిన డీఎంఈ.

## సౌకర్యాల కల్పనపై కలెక్టర్ తో చర్చించిన అధికారులు.

## ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆదేశించిన వైద్యారోగ్య శాఖ మంత్రి, ప్రభుత్వ సలహాదారు.



**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 17 :**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని డీ.ఎం.ఈ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్ర కుమార్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం గురువారం సందర్శించింది. డీఎంఈతో పాటు రాష్ట్ర ఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజినీర్ దేవేందర్ ఇతర అధికారులు ఆసుపత్రికి చేరుకుని నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలను, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివకుమార్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చేపట్టాల్సిన మరమ్మతు పనుల గురించి క్షేత్ర పర్యటనలో ఉన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తో గూగుల్ మీట్ ద్వారా సంప్రదించి చర్చించారు. నిజామాబాద్ జీజీహెచ్ పనితీరుపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలు హైదరాబాద్ లో ఉన్నత స్థాయి సమీక్ష జరిపిన సందర్భంగా వారి ఆదేశాల మేరకు డీ.ఎం.ఈ నేతృత్వంలోని బృందం జీజీహెచ్ ను సందర్శించిందని అధికారులు వెల్లడించారు. సాధారణ ప్రసవాల సంఖ్య తగ్గిపోవడం, మెడికల్ కళాశాలకు అనుబంధంగా కొనసాగుతూ ఆయా విభాగాలకు ప్రత్యేక వైద్య నిపుణులు ఉన్నప్పటికీ పలు అత్యవసర కేసులను హైదరాబాద్ లోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు పంపిస్తుండడం వంటి లోటుపాట్లను ఉన్నత స్థాయి సమీక్ష సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డీ.ఎం.ఈ ఇతర అధికారుల దృష్టికి తెచ్చారు. ఆసుపత్రిలో వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చేందుకు, అత్యవసరంగా మరమ్మతు పనులు చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి ప్రభుత్వ సలహాదారు సమీక్షలో ప్రస్తావిస్తూ ప్రత్యేక చొరవ చూపారు. వీరి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికారుల బృందం గురువారం జీజీహెచ్ లో వివిధ విభాగాలను సందర్శించి క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు. మరమ్మతు పనుల కోసం మంజూరైన నిధులు, వాటిని వెచ్చిస్తూ చేపట్టిన పనుల పురోగతి, పెండింగ్ పనుల గురించి కూడా వివరాలు సేకరించారు. ఇంకనూ ఆయా విభాగాలలో ఆధునికీకరణ పనులు చేపట్టాల్సి ఉన్న వాటి గురించి, ఆసుపత్రి నిర్వహణను మరింతగా మెరుగుపర్చేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ తో చర్చించారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 17:**

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఒక్కరోజు టోకెన్ సమ్మెలో భాగంగా గురువారం ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ముత్తెన్న, ఎం.సుధాకర్, యూనియన్ రాష్ట్ర నాయకులు ఆర్. రమేష్ లు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,740 గ్రామపంచాయతీల్లో సుమారు 60వేల మంది కార్మికులు వివిధ కేటగిరీలల్లో విధులు నిర్వహిస్తున్నారన్నారు. వారికి నెలలు తరబడి జీతాలు రాకపోవడంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో మెజారిటీ గ్రామ పంచాయతీలో 5,6 నెలలుగా వేతనాలు పెండింగులో ఉన్నాయన్నారు. వెంటనే పెండింగులో ఉన్న వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికిచ్చే చాలీచాలని జీతాలతో రోజులు గడవడం కూడా కష్టమవుతుందన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. పీఎఫ్, ఈ.ఎస్.ఐ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు, ప్రభుత్వ ఉద్యోగుల తరహా 30% పీఆర్సి పెంపు అమలు చేయాలని, అలాగే మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కారోబార్లను జూనియర్ కార్యదర్శులుగా నియమించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు జీతాలను వారి బ్యాంకు ఖాతాలలో వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు.
వారి సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# వడ్డీ వ్యాపారుల ఇళ్లపై పోలీసుల మెరుపు దాడి.

- నగదుతో పాటు విలువైన డాక్యుమెంట్ లు స్వాధీనం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 17:**



వడ్డీ వ్యాపారం పై పోలీస్ శాఖ దృష్టి సారించింది. సీపీ సాయి చైతన్య ఆదేశాలతో గురువారం ఉదయం జిల్లా కేంద్రంతో పాటు ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని చోట్ల అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న వారిపై పోలీసుల మెరుపు దాడులు నిర్వహించారు. వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారుల ఇండ్లలో తనిఖీలు నిర్వహించారు. నగరంలోని పలు స్టేషన్ ల పరిధిలో వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న పలువురు ఇండ్లలో సోదాలు నిర్వహించారు. నిజామాబాద్ ఏసీపి రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని సిఐలు, ఎస్ఐలు, ఎఆర్ సిబ్బందితో కలిసి రెండు పోలీస్ స్టేషన్ ల పరిధిలో వ్యాపారుల ఇండ్లలో, కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. పలువురు ఇండ్లలో నగదు, డాక్యుమెంట్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు స్వాధీనం చేసుకున్నారు.

# విశ్రాంత ఉద్యోగులు సమాజసేవలో భాగస్వాములు కావాలి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 17:**




విశ్రాంత ఉద్యోగులు సమాజసేవలో భాగస్వాములు కావాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. నగరంలోని సుభాష్ నగర్ లోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ట్ పర్సన్స్ అసోసియేషన్ వారి నూతన భవనం ప్రారంభోత్సవానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర శాఖలలో పని చేసి పదవి విరమణ పొందిన సీనియర్ సిటిజన్స్ అందరు వారి అనుభవాన్ని సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలని అన్నారు. విశ్రాంత ఉద్యోగులు గుర్నాల సరోజినమ్మ గారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వారు చేస్తున్న సేవ కార్యక్రమాలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల బినిఫిట్స్ ఇతర సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అలాగే విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కొరకు యోగ కేంద్రం, లైబ్రరీ ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు సమాకూర్చేల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేసిన సంఘం భవనం ఉపయోగనికి ధన్ పాల్ లక్ష్మి అండ్ భాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ధ్వరా వంద కుర్చీలు అందచేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న ప్రముఖులను ఎమ్మెల్యే సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, ఆల్ పెన్స నర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయతను మూటగట్టుకుని వెళుతున్న.

**న్యాయవాదుల సహకారం వెలలేనిది.**
**పౌరసమాజ తోడ్పాటు మరువలేనిది.**
**కార్యనిర్వాహక వ్యవస్థలు వెన్నంటి నడిచాయి.**
**వీడ్కోలు సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల.**



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 17:**

మూడున్నరేళ్ళ పదవి కాలంలో న్యాయాన్ని న్యాయార్థులకు అందించడంలో న్యాయవాదుల సహకారం వెలకట్టలేనిదని బదిలీపై వెళుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు ల ఆధ్వర్యంలో జిల్లాకోర్టు ప్రాంగణంలోని సమావేశపు హాల్ లో గురువారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడారు. న్యాయవాదులు, న్యాయమూర్తుల ఉమ్మడి లక్ష్యం కక్షిదారులకు కాలానుగుణంగా న్యాయసేవలు త్వరితగతిన అందించడమేనని ఆమె పేర్కొన్నారు. న్యాయసేవల లక్ష్య సాధనలో అన్ని అడుగులు అటువైపే పడ్డాయని ఆమె వివరించారు. సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించేంత వరకు న్యాయమూర్తులుగా, న్యాయవాదులుగా సమిష్టిగా శ్రమించామని జడ్జి సునీత అన్నారు. సమిష్టి కార్యసాధనలో జిల్లా న్యాయవ్యవస్థ సఫీలికృతం అయిందని,అయిన ఇంకెంతో చేయాల్సింది ఉన్నదని ఆమె అన్నారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ దైనందిన విధులలో జిల్లా అధికార యంత్రాంగం తోడ్పాటు



మరువలేనిదని తెలిపారు. వేలాదిమంది మహిళలకు, బాలికలకు ఆత్మరక్షణ కోసం ఇప్పించిన తైక్వాండో శిక్షణ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు లో చోటు దక్కించుకోవడం నిజామాబాద్ మహిళలోకపు చైతన్యశీలికి దక్కిన అరుదైన గౌరవం అని ఆమె అభివర్ణించారు. న్యాయసేవ సంస్థ కార్యక్రమాల విజయవంతంలో నిజామాబాద్ పౌరసమాజం సంపూర్ణంగా సహకరించి, ముందుండి నడిపించాయని ఆమె తెలిపారు. సమాజంలోని ప్రజా సమూహాలు అన్ని కలిసి ప్రజా న్యాయపీఠాలు (లోక్ అదాలత్ లు)విజయవంతం కావడానికి చేసిన తోడ్పాటు తోడు, నీడల నిలిచాయని జడ్జి సునీత అన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై వెళుతున్న తాను అందరి ఆత్మీయతను మూట గట్టుకుని వెళుతున్నాని ఆమె తెలిపారు. బార్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి మాట్లాడుతూ, బార్ అండ్ బెంచ్ సమన్వయంతో మెరుగైన న్యాయ ఫలితాలు కక్షిదారులకు అందించడంలో ముందుబాగాన నిలిచామని అన్నారు. బార్ కు బెంచ్ కు మధ్య శ్రీరామవారధిగా నిలుస్తామని బార్ ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ మహిళలోకానికి, సామాజిక మార్పుకోసం మూడున్నరేళ్ళ పదవి కాలంలో జిలాజడ్జిగా , నాయసేవ సంస్థ ఛైర్ పర్సన్ గా పదవులకు వన్నె తెచ్చారని తెలిపారు. అనంతరం మెమెంటో, శాలువతో బదిలీపై వెళుతున్న జిల్లాజడ్జి సునీతకు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు దిలీప్, సురేష్,సంయుక్త కార్యదర్శి ఝాన్సీరాణి, కోశాధికారి నారాయణ దాసు,లైబ్రరీ కార్యదర్శి శ్రీమాన్, న్యాయవాదులు రమాదేవి, ప్రభుత్వ న్యాయవాది అమిదాల సుదర్శన్, ఆకుల రమేశ్, కృపాకర్ రెడ్డి, జగదీశ్వర్ రావు, కిరణ్ కుమార్ గౌడ్, మాజీ పిపి మధుసూదన్ రావు, టక్కర్ హన్మంత్ రెడ్డి, అజార్ కిషన్ రావు, వి.భాస్కర్, పరుచూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా సిద్ధం చేయండి.

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఏప్రిల్ 17:**



అర్హత కలిగిన నిరుపేద కుటుంబాల వారిని ఇందిరమ్మ ఇండ్ల జాబితా కు ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం పాల్వంచ, మాచారెడ్డి మండల కేంద్రాలలో ఆయా మండలాల పంచాయతీ కార్యదర్శులతో కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు నిరుపేద వర్గాల కుటుంబాల వారిని ఎంపిక చేసే విధంగా ఆయా ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తెలియజేయాలని అన్నారు. అర్హుల జాబితాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని, గ్రామ పంచాయతీ వారీగా సర్వే చేపట్టాలని అన్నారు. అనంతరం మాచారెడ్డి లో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, మండల ప్రత్యేక అధికారి సురేష్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు హెూమియో మందుల పంపిణీ.

**వేగుచుక్క న్యూస్:నిజామాబాదు**

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులకు గురువారం డాక్టర్ పద్మజాకులకర్ణి, డాక్టర్ అనంత్ కులకర్ణి వడదెబ్బ తగలకుండా ఉండేందుకు హెూమియో మందులను ఉచితంగా పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ అధ్యక్షులు పద్మ శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎండలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసులను దృష్టిలో ఉంచుకొని సన్ స్ట్రోక్ రాకుండా ముందుజాగ్రత్తగా హెూమియో మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. ట్రాఫిక్ పోలీసులు డాక్టర్ల సూచన మేరకు మందులు వాడాలని సూచించారు. ట్రాఫిక్ ఏసీపి నారాయణ మాట్లాడుతూ పోలీసుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచితంగా హెూమియో మందులు పంపిణీ చేసిన రోటరీ క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు రంజిత్ సింగ్ ఠాకూర్, సూర్య ప్రకాష్, బంగారి వీరబ్రహ్మం, గంజి రమేష్, వేముల చక్రధర్, తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ నాయకులా...! వీధి రౌడీలా.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 17**

: బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై కాంగ్రెస్ నేత అంజన్ కుమార్ యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ తీవ్రంగా ఖండించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లు చార్జిషీట్లో చేర్చడంతో కాంగ్రెస్ నిరసన చేపట్టిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సమక్షంలోనే కిషన్ రెడ్డిపై అసభ్య వ్యాఖ్యలు చేయడం దారుణం అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కుంబకోణలకు కేరఫ్ అడ్రస్ అని నిజాలు బయటపడుతుంటే భరించలేని కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీల ప్రవర్తిస్తూ బిజెపి నాయకులపై, మోదీ గారిపై అశ్లీల పదజాలంతో దుషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.
కాంగ్రెస్ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు, వీధి గుండాలు వ్యవహారించినట్లు వ్యవహారిస్తే ప్రజలే తగిన బుద్ది చెప్తారని హెచ్చరించారు. గతంలో బండి సంజయ్ గారు, ఆర్ఎస్ఎస్ నాయకులపై కూడా బెదిరింపులకు పాల్పడటం కాంగ్రెస్ గుండా రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. అంజన్ కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీని డిమాండ్ చేసారు.

## బోరుగడ్డ అనిల్‌కు ఏపీ హైకోర్టు గట్టి షాక్

అమరావతి:నకిలీ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైసీపీ కార్యకర్త, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్‌కు ఏపీ హైకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. అతడి తల్లి అనారోగ్యంతో ఉన్నట్లు ఇచ్చిన సర్టిఫికేట్‌పై రాత, సంతకం తనది కాదని లలితా సూపర్ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ పివి రాఘవ శర్మ ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే పోలీసులకు వైద్యుడు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బోరుగడ్డ అనిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ రాఘవశర్మ వాంగ్మూలాన్ని ఓ జ్యుడీషియల్ ఫస్ట్ క్లస్ మేజిస్ట్రేట్‌తో రికార్డు చేయించి తమకు పంపాలని గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఏపీ హైకోర్టు గురువారం ఆదేశించింది. అయితే ఇప్పటికే రికార్డు చేసి కోర్టు ముందుకు తెచ్చిన వైద్యుడి వాంగ్మూలం రికార్డును గుంటూరు జిల్లా ప్రదాన న్యాయమూర్తికి పంపాలని రిజిస్ట్రీని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఇక పిటిషనర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ నిర్ణయాన్ని వెల్లడించాలని బోరుగడ్డ అనిల్ తరుపు న్యాయవాది హైకోర్టును అభ్యర్థించారు. అయితే ఈ అభ్యర్ధనను హైకోర్టు నిర్ద్వందంగా తొసిపుచ్చింది. ఈ నకిలీ సర్టిఫికేట్ వ్యవహారంలో నిజానిజాలు తేలిన తర్వాతే బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపడతామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఆ క్రమంలో ఈ కేసు విచారణను రెండు వారాల పాటు–వాయిదా వేస్తున్నట్లు– న్యాయమూర్తి ప్రకటించారు. ఇక బోరుగడ్డ అనిల్.. తన తల్లి గుండె సంబందిత వ్యాధితో బాధపడుతూ చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారంటూ గతంలో హైకోర్టుకు వెల్లడించిన సంగతి తెలిసిందే. దీంతో బెయిల్ కోసం నకిలీ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించి మధ్యంతర బెయిల్ పొడిగించుకున్నట్లు–బోరుగడ్డ అనిల్‌పై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో తాను ఎలాంటి సర్టిఫికేట్ ఇవ్వలేదని లలితా సూపర్ స్పెషాల్టీ హస్పటల్ వైద్యులు డాక్టర్ పివి రాఘవశర్మ వెల్లడించారు. ఇక బోరుగడ్డ అనిల్‌పై కోర్టు దిక్కార చర్యలు ప్రారంభించాలంటూ అనుబంధ పిటిషన్‌ను ఏపీ హైకోర్టులో పోలీసులు తాజాగా దాఖలు చేశారు.

# పేదలకు సర్కార్ తీపి కబురు.. అర్హులైన వారికి భూములు..



**ఖమ్మం:** తెలంగాణలో అర్హులైన పేదలకు భూములు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. గత బీఆర్ఎస్

> భూ భారతి చట్టం దేశంలోనే రోల్ మోడల్ కాబోతోందని అన్నారు. గతంలో ధరణిలో డబ్బులు కట్టాల్సి వచ్చే దని.. భూ భారతిలో రూపాయి కూడా చెల్లించ కుండానే అప్లికేషన్లు చేసుకోవచ్చునని చెప్పారు.

ప్రభుత్వ హయాంలో ధరణిని అడ్డం పెట్టుకొని చాలా మంది భూములు ఆక్రమించారని ఆరోపించారు. ఆయా భూములను భూ భారతి పోర్టల్ ద్వారా ఆడిట్ చేయించి స్వాధీనం చేసుకుంటామన్నారు. అనంతరం వాటిని పేదలకు పంచనున్నట్లు వెల్లడించారు.

తెలంగాణ ప్రభుత్వం ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి పోర్టల్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, అప్పీళ్లు, భూ రికార్డుల సవరణల కోసం తొలుత తెలంగాణలోని నాలుగు మండలాల్లో భూ భారతిని ప్రారంబించారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపురం, నారాయణపేట జిల్లా మద్దూరు మండలాల్లో భూముల క్రయవిక్రయాలు, ఇతర భూ సంబంధిత సేవలు భూ భారతి పోర్టల్ ద్వారా నిర్వహించనున్నారు.

భూభారతి పైలెట్ ప్రాజెక్ట్‌కు ఎంపిక చేసిన ఈ 4 మండలాల్లో నేటి నుంచి రెవెన్యూ సదస్సులు జరగనున్నాయి. అక్కడ రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారులు దరఖాస్తులు స్వీకరించి, వాటిని పోర్టల్ ద్వారా పరిష్కరిస్తారు. ఈ సదస్సులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు నారాయణ పేట జిల్లా మద్దూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి పొంగులేటి.. భూ భారతి చట్టం దేశంలోనే రోల్ మోడల్ కాబోతోందని అన్నారు. గతంలో ధరణిలో డబ్బులు కట్టాల్సి వచ్చే దని.. భూ భారతిలో రూపాయి కూడా చెల్లించ కుండానే అప్లికేషన్లు చేసుకోవచ్చునని చెప్పారు.

అదే సమయంలో తెలంగాణలోని పేదలకు ఆయన తీపి కబురు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల భూములను కొల్లగొట్టిందని ఆరోపించిన పొంగులేటి.. ఆడిట్ చేసి ఆ భూములను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. ధరణిని అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ లక్షలాది ఎకరాలను దొచేసిందన్నారు. ధరణిలో తప్పులు ఉన్నాయంటూ బీఆర్ఎస్ నేతలే తన వద్దకు వచ్చారని వెల్లడించారు. భూ భారతి పోర్టల్ ద్వారా ఆక్రమణ గురైన భూములను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. అనంతరం వాటిని రాష్ట్రంలోని అర్హులైన పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలోని రైతుల భూ సమస్యలను ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా పరిష్కరిస్తామని అన్నారు. అధికారులే స్వయంగా ప్రజల వద్దకు వచ్చి వారి భూ సంబంధిత సమస్యలను పరిష్కరిస్తారని పొంగులేటి వెల్లడించారు. రైతుల సమస్యలు తెలుసుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ డివిజన్లలో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించిన ట్లు చెప్పారు. మే 1 నుంచి రాష్ట్రంలోని మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. భవిష్యత్తులో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కో కుండా భూ భారతిచట్టం ద్వారా వారికి పూర్తి భద్రత కల్పిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

## పోక్సో కేసుల్లో 20శాతంమంది మైనర్లే

విశాఖపట్టణం: ప్రేమ అనే ముసుగులో యువత బలైపోతున్నారని.. ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. విశాఖలో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. పోక్సో కేసుల్లో 20 శాతం మంది నిందితులు 20 ఏళ్ల లోపు వాళ్లే ఉంటు–న్నారన్నారు. 18 ఏళ్లలోపు వాళ్లు 60 శాతం మంది ఉంటు–న్నారని చెప్పారు. అన్ని విద్యాలయాల్లో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్ట్‌గా పాఠాల్లో చేర్చుతామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 'మహిళా రక్షణకు కలసికట్టు–గా' కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. వంద సంవత్సరాల జీవితం కోసం యువత ఆలోచన చేయాలి. స్వీయ నియంత్రణ అందరూ అలవాటు– చేసుకోవాలి. మన కోసం నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రుల కోసం ఒక్క క్షణం ఆలోచించాలి. యువత భవిష్యత్తును గంజాయి నాశనం చేస్తుంది. యువత.. జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోవద్దని అనిత సూచించారు.

## ఎస్సీ వర్గీకరణపై ఎపి ప్రభుత్వం ఆర్డినెన్స్

అమరావతి: చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో గురువారం రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు– ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ– అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ పక్రియ పూర్తి కావడానికి సహకరించినందుకు వారికి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. 16వ తేదీన వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన, న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పక్రియలో అతి ముఖ్యమైన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

## తెలంగాణలో కొత్త రైల్వే లైన్..
## ఆ రూట్‌లోనే, 88% భూసేకరణ పూర్తి..



**రాజన్న సిరిసిల్ల:** తెలంగాణలో కొత్తపల్లి–మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలో భూసేకరణ వేగంగా జరుగుతోంది. ఇప్పటికే 88 శాతం భూసేకరణ పూర్తయిందని, పెండింగ్‌లో ఉన్న భూసేకరణను త్వరగా పూర్తి చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. త్వరలోనే నిర్వాసితులకు పరిహారం చెల్లించే ప్రక్రియను ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణలో మరో కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి చకచకా అడుగులు పడుతున్నాయి. ప్రతిష్టాత్మకమైన కొత్తపల్లి–మనోహరాబాద్ రైల్వే లైన్ ప్రాజెక్ట్ కోసం రాజన్న సిరిసిల్ల జిల్లాలో భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఇప్పటివరకు అవసరమైన భూమిలో దాదాపు 88 శాతం సేకరించామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం (ఏప్రిల్ 17న) వెల్లడించారు. సెంట్రల్ క్యాబినెట్ సెక్రటరీతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ వివరాలను తెలియజేశారు.

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడు తూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఈ రైల్వే లైన్ సుమారు 40 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుందని తెలిపారు. దీని కోసం మొత్తం 386.21 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉండగా, ఇప్పటికే 342.46 హెక్టార్ల భూమిని రైల్వే శాఖకు అధికారికంగా బదిలీ చేశామని ఆయన పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ కేవలం 43.75 హెక్టార్లు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.

అంతేకాకుండా.. పెండింగ్‌లో ఉన్న సేకరణలో భాగంగా ఉన్న 15.21 హెక్టార్ల రిజర్వ్ ఫారెస్ట్ భూములను కూడా రైల్వే శాఖకు అప్పగించామని కలెక్టర్ తెలిపారు. దీనికి ప్రతిగా, అటవీ శాఖ యొక్క అవసరాల కోసం కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో 38.05 ఎకరాల భూమిని కేటాయించినట్లు ఆయన వివరించారు. భూసేకరణకు సంబంధించిన ఆర్థిక అంశాలపై మాట్లాడుతూ.. ఇప్పటికే రూ. 68.80 కోట్లు ప్రత్యేక నిధి (పీడీ అకౌంట్)లో జమయ్యాయని.. ప్రభుత్వ ఆమోదం లభించిన వెంటనే భూమి కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం చెల్లించే ప్రక్రియను ప్రారంభిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఈ ముఖ్యమైన వీడియో కాన్ఫరెన్స్‌లో ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ హనుమంతు, సూపరింటెండెంట్ శ్రీకాంత్‌తో పాటుఇతర సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో రైల్వే లైన్ ప్రాజెక్ట్ యొక్క పురోగతిని కలెక్టర్ ఉన్నతాధికారులకు వివరించారు. రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతు లు, భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అతి కిరాతకంగా ఐదు కుక్క పిల్లలను చంపిన యువకుడు..



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఒక వ్యక్తి ఐదు నవ జాత కుక్క పిల్లలను అత్యంత కిరాతకంగా చంపే శాడు. సీసీటీవీ ఫుటేజ్‌ల ద్వారా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. ఆ వ్యక్తి వాటిని నేలకేసి కొట్టి, గోడకు విసిరి చంపి.. కొన ఊపిరితో ఉన్న వాటి తలలను కాలితో తొక్కాడు. ఈ అమానుష ఘటనపై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. జంతు సంక్షేమ కార్యకర్తలు నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

హైదరాబాద్ నగరంలో చోటుచేసుకున్న ఈ హృదయ విదారక ఘటన చూస్తుంటే ఎవరికైనా కోపం రాక మానదు. అభం శుభం తెలియని.. కళ్ళు కూడా పూర్తిగా తెరవని ఐదు పసి కుక్క పిల్లలను ఒక వ్యక్తి అత్యంత కిరాతకంగా చంపిన తీరు దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఆ దుర్మార్గుడు వాటిని నేలకేసి కొట్టి, గోడలకు విసిరి చంపాడంటే అతనిలో ఎంతటి క్రూరత్వం నిండి ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతటితో ఆగకుండా.. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న ఆ మూగ జీవుల తలలను తన కాలితో తొక్కి చంపేశాడంటే అతనిది రాక్షస మనస్తత్వం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ అమానుష ఘటన సీసీ కెమెరాల్లో రికార్డు కావడంతో వెలుగులోకి వచ్చింది. ఫతేనగర్‌లోని ఒక గేటెడ్ కమ్యూనిటీ సెల్లార్‌లో ఆరు రోజుల వయసున్న ఆ కుక్క పిల్లలు చనిపోయి కనిపించాయి. అసలేం జరిగిందో తెలుసుకోవడానికి అపార్ట్‌మెంట్ యజమాన్యం సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించగా.. అదే కమ్యూనిటీలో నివసించే ఆశిష్ అనే వ్యాపారి ఈ దారుణానికి ఒడిగట్టాడు. యజమానులు నిలదీయగా.. ఆ కుక్క పిల్లలు తన పెంపుడు కుక్క దగ్గరకు వచ్చాయని.. అందుకే చంపేశానని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు.

ఈ ఘటనపై అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జంతు సంక్షేమ కార్యకర్త ముదావత్ ప్రీతి మాట్లాడుతూ.. వీధుల్లో ఇలాంటి క్రూరమైన చర్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టడానికి కఠినమైన శిక్షలు విధించాలని ఆమె డిమాండ్ చేశారు. నిజానికి.. మూగజీవుల పట్ల ఇంతటి దారుణంగా ప్రవర్తించే వారికి కఠినమైన శిక్షలు వేయకపోతే.. ఇలాంటి అకృత్యాలు పునరావృతమయ్యే ప్రమాదం ఉందన్నారు.

ఈ వీడియో చూసిన నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఆ దుర్మార్గుడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "అప్పుడే బుడి బుడి అడుగులు వేస్తున్న ఆ కుక్క పిల్లలను బాల్ విసిరేసినట్లు విసిరేశాడు. ఇంత అమానుష ఘటన చూసిన తర్వాత ఒళ్లు మండిపోతుంది. అతడికి జైలు శిక్ష విధించండి" అంటూ ఓ నెటిజన్ తమ ఆవేదనను వ్యక్తం చేశాడు. నిజానికి.. ఈ ఘటన చూసిన ఎవరికైనా ఇలాంటి భావన కలగడం సహజం. ఒక నిండు ప్రాణాన్ని తీసే హక్కు ఎవరికీ లేదు.. ఇక అభం శు భం తెలియని పసి ప్రాణుల పట్ల ఇంతటి క్రూరత్వం చూపడం క్షమించరాని నేరం. ఈ ఘటన కేవలం ఒక వ్యక్తి చేసిన అకృత్యం మాత్రమే కాదు.. ఇది సమాజంలో మానవత్వం క్షీణిస్తున్న తీరుకు ఒక హెచ్చరిక. మూగజీవుల పట్ల ప్రేమ, దయ చూపడం మనందరి బాధ్యత. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు కేవలం స్పందించడం మాత్రమే కాకుండా.. వాటిని నివారించడానికి కూడా కృషి చేయాలి. జంతు సంరక్షణ చట్టాలను మరింత కఠినంగా అమలు చేయాలి. పాఠశాల స్థాయి నుంచే జంతువుల పట్ల ప్రేమ, కరుణ కలిగి ఉండటం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలి.

## ముందే వస్తానని...డుమ్మా కొట్టిన విజయసాయి

విజయవాడ: వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణకు మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి గైర్హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల ఈరోజు విచారణకు రాలేకపోతున్నట్లు– సిట్‌కు సమాచారం పంపారు. ఎప్పుడు వస్తానో మళ్లీ సమాచారం ఇస్తానని సిట్ అధికారులకు కబురు పంపించారు. ఈ కేసుకు సంబంధించి 18న విచారణకు రావాల్సిందిగా విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయని అందుకే ఒకరోజు ముందుగానే అంటే గురువారమే విచారణకు వస్తానని సిట్ అధికారులకు సాయిరెడ్డి సమాచారం ఇచ్చారు. అందుకు సిట్ అధికారులు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఇప్పుడు రాలేనని, మళ్లీ మరోసారి వస్తానని విజయసారెడ్డి చెప్పడం పోలీసులను అవాక్కయ్యేలా చేసింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకున్నారని నిర్ధారణ అయ్యింది. దీనిపై విచారణ జరిపిన సిట్.. పలు ఆధారాలను కూడా సేకరించింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం మొత్తానికి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూత్రధారి అని, ఆయన కనుసన్నల్లోనే మద్యం కుంభకోణం నడిచిందని నిర్ధారించారు. అయితే ఇప్పటికే మూడు సార్లు విచారణకు రావాల్సిందిగా కసిరెడ్డికి సిట్ నోటీ–సులు జారీ చేసింది. అయితే మూడు సార్లు కూడా విచారణకు డుమ్మా కొట్టారు. అంతేకాకుండా కసిరెడ్డి ఫోన్లు కూడా స్విచ్ఆఫ్ చేసిన పరిస్థితి. ఆయన కుటు–ంబసభ్యులను కలిసి నోటీసులు ఇచ్చారు. అలాగే కసిరెడ్డి తండ్రికి
నోటీ–సులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి శుక్రవారం విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులు ఇచ్చారు. అయితే మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణకు వచ్చే అవకాశం ఉంది. కాగా.. మిథున్ రెడ్డితో కలిసి విజయసాయిరెడ్డిని విచారించాలని భావించిన సిట్.. విచారణకు రావాల్సిందిగా సాయిరెడ్డికి నోటీ–సులు ఇచ్చారు.